క్లుప్తంగా

పుస్తె, మెట్టెలు అందజేత



పుస్తె, మెట్టెలను అందజేస్తున్న సర్పంచ్ దంపతులు

షాద్‌నగర్: మండల పరిధిలోని కంసాన్‌పల్లి గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కాకర్లాల జంగయ్య కుమారుడు లింగం వివాహానికి సర్పంచ్ బసిరెడ్డి పద్మారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బసిరెడ్డి నరేందర్‌రెడ్డి దంపతులు శుక్రవారం పుస్తె, మెట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. నిరుపేదలను ఎల్లవేలలా సహకరిస్తామన్నారు. గ్రామంలో పేదల వివాహాలకు సాయం అందిస్తున్నామన్నా రు.

బీఎస్పీతోనే బీసీలకు న్యాయం

పార్టీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ప్రశాంత్

కొందుర్గు: బీఎస్పీ అధికారంలోకి వస్తేనే బీసీలకు న్యాయం జరుగుతుందని పార్టీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ప్రశాంత్ అన్నారు. బీసీలకు 50శాతం రిజర్వేషన్ పెంచాలని డిమాండ్ చేస్తూ పార్టీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా శుక్రవారం బీఎస్పీ నాయకులు మండల పరిధిలోని చెర్కుపల్లిలో ఇంటింటికి తిరుగుతూ సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ.. ఒక్కసారి బీఎస్పీకి అవకాశం ఇస్తే బహుజనుల బతుకులు మారుతాయని చెప్పారు. కేవలం 10 శాతం జనాభా ఉన్న అగ్రకులాల పెత్తనం నుంచి బయటపడాలంటే బీఎస్పీ అధికారంలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం



ఆర్థికసాయం అందజేస్తున్న మహేశ్

షాబాద్: మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని మహేశ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బోనగిరిపల్లి గ్రామానికి చెందిన లింగాల పదమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న ప్రజాసేవకుడు మహేశ్ మృతురాలి కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ జాతీయ అవార్డు గ్రహీత వెంకటేశ్, ఎల్లేశ్, సాయిప్రసాద్, రమే శ్, జగదీశ్, నవీన్, మధుకుమార్ తదితరులున్నారు.

అంత్యోదయ కార్డులు ఇప్పించండి



డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న పేదలు

షాద్‌నగర్‌రూరల్: ప్రభుత్వం పేదలకు ఇచ్చే అంత్యోదయ రేషన్ కార్డులను తమకు ఇప్పించాలని కోరుతూ శుక్రవారం పలువురు ఫరూఖ్‌నగర్ డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అర్హులైన వారికి కొత్త అంత్యోదయ కార్డులు ఇవ్వాలని పలుమార్లు అధికారుల కలిసినా పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే కార్డులు, బియ్యం ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో చేగూరి శేఖర్‌గౌడ్ లక్ష్మీబాయి, వరలక్ష్మి, మనీలా, శ్రీదేవి, సరిత, సుగుణ, మ హేశ్, అంజయ్య, శ్రీను, ఆనంద్ తదితరులున్నా రు.

బాలిక రక్షణ పై అవగాహన సదస్సు



మాట్లాడుతున్న ఏపీఓ అనిత

షాద్‌నగర్‌రూరల్: మండల పరిధిలోని కిషన్‌నగర్ జెడ్పీహెచ్‌ఎస్‌లో శుక్రవారం బాలికల రక్షణ, భద్రత పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీఓ అనిత హాజరై మాట్లాడారు. బాలికలు అపరిచితుల వ్యక్తుల పై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈవ్ టీజింగ్‌కు పాల్పడితే వెంటనే పోలీసులకు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు సమాచారాన్ని అందజేయాలన్నారు. బాలికల భద్రత, రక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని అన్నారు. అదేవిధంగా బాలికలు విద్యలో రాణించి సమాజంలో ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమలో హెచ్‌ఎం గిరిధర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పెరుగుతున్న ఆధ్యాత్మికత

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య
- సురంగల్‌లో కట్టమైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన



మొయినాబాద్: సురంగల్‌లో బోనాల ఊరేగింపు

మొయినాబాద్: గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం పెరుగుతోందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మండల పరిధిలోని సురంగల్‌లో పునఃనిర్మించిన కట్టమైసమ్మ తల్లి ఆలయంలో శుక్రవారం విగ్రహ ప్రతిష్ఠానోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆధ్మాతిక వాతావరణం పెరగడంతో గ్రామాల్లో ప్రశాంతత వాతావరణం పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మహిళలు బోనమెత్తి అమ్మవారి ఆలయానికి చేరుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ గడ్డం లావణ్య అంజిరెడ్డి, టీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు జయవంత్, మాజీ సర్పంచ్‌లు భద్రప్ప, చంద్రయ్య, లావణ్య, రాంచంద్రయ్య, ఉపసర్పంచ్ యాదమ్మ, మాజీ ఉపసర్పంచ్‌లు అంజిరెడ్డి, జైపాల్‌రెడ్డి, నాయకులు కంజర్ల ప్రకాశ్, కొత్త నర్సింహారెడ్డి, గడ్డం వెంకట్‌రెడ్డి, భాస్కరాచారి, జగన్‌మోహన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, సీతారాంరెడ్డి, మహేందర్‌రెడ్డి, గున్నాల గోపాల్‌రెడ్డి, షాబాద్ దర్శన్, మాణయ్య, రవియాదవ్, ఆలయ కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలు ప్రశాంతతకు నిలయాలు

మొయినాబాద్ రూరల్: ఆలయాలు ప్రశాంతతకు నిలయాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మండల పరిధిలోని కనకమామిడి దత్తాత్రేయ ఆలయంలో వారణాసి రామయ్య వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పటోళ్ల జనార్దన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దేవరంపల్లి మహేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు జీవంత్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు 'ఎన్‌సీసీ' సాయం



వృద్ధులకు సరుకులు అందజేసిన ఎన్‌సీసీ విద్యార్థులు

షాద్‌నగర్‌రూరల్: పట్టణ శివారులో ఉన్న ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ ఆశ్రమాన్ని శుక్రవారం ఇన్ఫాంట్ జీసస్ ఇంటర్నేషన్ పాఠశాలకు చెందిన ఎన్‌సీసీ విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని అనాథ వృద్ధులకు నిత్యావసర సరుకులు అందజేశారు. అనంతరం విద్యార్థులు తమ సాంస్కృతిక కార్యక్రమాలతో వారిని అలరించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌సీఎన్ వ్యవస్థాపకులు డాక్టర్ గీతా థామస్‌రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కల్పనలో ప్రభుత్వం విఫలం

బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీవర్ధన్‌రెడ్డి



మాట్లాడుతున్న శ్రీవర్ధన్‌రెడ్డి

షాద్‌నగర్: స్థానిక పరిశ్రమల్లో నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీవర్ధన్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం మండల పరిధిలోని రంగంపల్లి గ్రామంలో ప్రజా గోస–బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన శ్రీవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ... షాద్‌నగర్ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్నా.. స్థానికులకు ఉపాధి కల్పించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలమూరు ఎత్తిపోతల పథకంలో భాగంగా లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం పూర్తైతే షాద్‌నగర్ సస్యశ్యామలం అవుతుందని అన్నారు. ప్రభుత్వం ఈ రిజర్వాయ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ముందుకు సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్, శ్రీనివాస్‌చారి, వెంకటేశ్, రమేష్, గిరి, అశోక్, సత్యనారాయణ, శివరాజ్, సునీల్, శివకుమార్, వేణు, లింగం, భాను, రఘు తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాల వెలికితీతకే క్రీడా పోటీలు



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న అవినాశ్‌రెడ్డి

జెడ్పీటీసీ సభ్యుడు అవినాశ్‌రెడ్డి

షాబాద్: నైపుణ్యాల వెలికితీతకు క్రీడాపోటీలు ఉపయోగపడుతాయని షాబాద్ జెడ్పీటీసీ సభ్యుడు పట్నం అవినాశ్‌రెడ్డి అన్నారు. దివంగత నేత పట్నం రాజేందర్‌రెడ్డి స్మారకార్థం నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు హోరా హోరీగా సాగుతున్నాయి. మండల కేంద్రంలోని పీఆర్‌ఆర్ మినీ స్టేడియంలో శుక్రవారం ఆయన క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ... క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని సూచించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. పోటీలతో గ్రామాల మధ్య స్నేహ బంధాలు పెరుగుతాయన్నారు. గెలుపోటములు సమానంగా స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గూడూరు నర్సింగ్‌రావు, టీఆర్‌ఎస్ నాయకులు రాజేందర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, ప్రభాకర్‌రెడ్డి, మునీర్, ఇమ్రాన్, సత్యం, ముత్రం, సుధాకర్‌రెడ్డి, నిర్వాహకులు కె.మహేశ్ యాదవ్, రమేశ్‌యాదవ్, ధనుంజయ్, మొయిస్ తదితరులున్నారు.

కాంగ్రెస్ విధానాలు వివరించండి

యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అర్జున్ లక్ష్మణ్



యూత్ జోడో–బూత్ జోడో కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

కేశంపేట: కాంగ్రెస్ పార్టీ విధానాలను నాయకులు ప్రజలకు వివరించాలని యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అర్జున్‌లక్ష్మణ్ అన్నారు. మండల పరిధిలోని పాపిరెడ్డిగూడ, ఇప్పలపల్లి, పోమాల్‌పల్లి గ్రామాల్లో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భాస్కర్‌గౌడ్ అధ్యక్షతన శుక్రవారం యూత్‌జోడో–బూత్‌జోడో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అర్జున్‌లక్ష్మణ్ కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 500లకే వంట గ్యాస్ అందజేస్తుందని చెప్పారు. బూత్ కమిటీ సభ్యులు క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ విధానాలను వివరించి పార్టీ గెలుపునకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోమాల్‌పల్లి ఉప సర్పంచ్ రమేశ్, శ్రీనాథ్, రాజేశ్, నరేశ్, ఆనంద్, ప్రవీణ్, శ్రీహరి, సాయికుమార్, యాదయ్య, భిక్షపతి, సత్యంగౌడ్, రాంచందర్, రఘుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మూగజీవాలను కాపాడుకోవాలి



గొర్రెలకు నట్టల మందు వేస్తున్న డాక్టర్ దేవిరెడ్డి

పశువైద్యాధికారి దేవిరెడ్డి

మొయినాబాద్‌రూరల్: రైతులు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు జీవాలను ఆరోగ్యంగా కాపాడుకోవాలని పశువైద్యాధికారి దేవిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కనకమామిడి గ్రామంలో మేకలు, గొర్రెలకు నట్టల నివారణ మందు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నట్టల వలన జీవాల్లో వ్యాధి నిరోధక శక్తి తగ్గి జీవాలు వ్యాధి బారినపడి అనారోగ్యానికి గురవుతున్నాయన్నారు. రక్త హీనత కలగడం, పెరుగుదల తగ్గడం లాంటివి కలుగుతాయని చెప్పారు. కనకమామిడి గ్రామంలో 1,489 జీవాలకు నట్టల మందులు వేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

భూ సమస్యలు పరిష్కరించండి

సీపీఐ రాష్ట్ర రైతువిభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభులింగం



శంకర్‌పల్లి: డిప్యూటీ తహసీల్దార్ ప్రియాంకకు వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

శంకర్‌పల్లి: రైతు సమస్యలు పరిష్కరించాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభులింగం, రాష్ట్ర రైతు సంఘం కౌన్సిల్ సభ్యుడు సుధాకర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం రాష్ట్ర రైతు సంఘం పిలుపు మేరకు పట్టణ కేంద్రంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ ప్రియాంకకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 50 ఏళ్లు నిండిన ప్రతీ రైతుకు నెలకు రూ.5 వేలు పింఛన్ అందించాలని డిమాండ్ చేశారు. పంటకు గిట్టుబాటు ధరను కల్పించాలన్నా రు. మండలంలోని ప్రొద్దటూరు గ్రామంలోని సర్వే నెంబర్ 240, 241లోని 24 ఎకరాల భూమిని 50మంది దళిత రైతులు సాగు చేసుకుంటూ కాస్తు కాలంలో ఉన్నారని వారికి పట్టాలను అందించాలని డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లలో ఇల్లు లేని నిరుపేదలకు కేటాయించాలని కోరారు. ధరణి సమస్యల పరిష్కా రానికి త్వరలోనే కలెక్టరేట్ ముట్టడిస్తామని చెప్పా రు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు షాబుద్దీన్, చంద్రయ్య, గోపాల్‌రెడ్డి, పర్మయ్య, యాదయ్యగౌడ్, అంజయ్య, బుచ్చయ్య, సాయిలు, వెంకటయ్య, చిలుకమ్మ, మాధవి, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

ధరణి సమస్యలు పరిష్కరించండి

మొయినాబాద్: ధరణి పోర్టల్‌తో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని.. ధరణి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఐ అనుబంధ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభులింగం అన్నారు. శుక్రవారం మొయినాబాద్ మండల తహసీల్దార్ అశోక్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలేదని.. రైతు రుణమాఫీ వెంటనే చపట్టాలన్నారు. 50 సంవత్సరాలు నిండిన రైతులకు రూ 5వేలు పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మొయినాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో పేదలకు ఇచ్చిన ఇళ్ల పట్టాలకు స్థలాలను చూపించాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సుధాకర్‌గౌడ్, రైతు సంఘం నాయకులు జలీల్, ప్రభాకర్, రైతులు పాల్గొన్నారు.

పోలీసులపై హత్య కేసు నమోదు చేయాలి

ఆర్డీఓ రాజేశ్వరికి బీఎస్పీ నాయకుల వినతి

షాద్‌నగర్‌టౌన్: మెదక్ జిల్లాలో యువకుడు ఖాదర్ ఖాన్‌ను అకారణంగా కొట్టి మృతికి కారకులైన పోలీసుల పై హత్య కేసు నమోదు చేయాలని బీఎస్పీ నాయకులు ఆర్డీఓ రాజేశ్వరికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ... పోలీసుల చిత్రహింసల కారణంగానే ఖాదర్ ఖాన్‌ను మృతి చెందాడని ఆరోపించారు. వారిపై హత్య కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో నాయకులు రాములు, ప్రశాంత్, భీమయ్య, కుమార్, హరికుమార్, లక్ష్మయ్య, ఆంజనేయులు, చందు తదితరులు పాల్గొన్నారు.

బస్ షెల్టర్‌ను నిర్మించండి

ఎంపీటీసీ సభ్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణ

నందిగామ: నందిగామలో పాత జాతీయ రహదారిపై బస్ షెల్టర్ లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే బస్ షెల్టర్ నిర్మించాలని ఎంపీటీసీ సభ్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. వేసవిలో ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా బస్ షెల్టర్ నిర్మించాలని కోరారు. మరుగుదొడ్లు లేక మహిళలు, విద్యార్థినులు ఇబ్బంది పడుతున్నారన్నారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి బస్‌షెల్టర్, మరుగుదొడ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. లేని ఎడల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు



దీక్ష చేస్తున్న వీహెచ్‌పీ నాయకులు

షాద్‌నగర్‌టౌన్: ఫరూఖ్‌నగర్‌లోని వేంకటేశ్వర ఆలయం ఎదుట ఉన్న రథశాలను కూల్చొద్దంటూ వీహెచ్‌ఎపీ, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో రెండవ రోజు శుక్రవారం రిలే దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... రహదారి విస్తరణకు హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా అధికారులు చర్యలు చేపడితే ఊరుకునేది లేదని అన్నారు. వెంకటేశ్, హన్మంత్‌రెడ్డి, ప్రదీప్, వంశీ, మంగ విజయ్, వినయ్, అచ్యుత్, అనిల్, చిన్న, నర్సింహ, రవి, మల్లేశ్, నందు, గిరి పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలి

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రామస్వామి



వైద్య శిబిరం ప్రారంభిస్తున్న సీపీఐ నాయకులు

చేవెళ్ల: గుడిసెలు వేసుకున్న పేదలకు ఇళ్ల స్థలా లు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.రామస్వామి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని ఉంటున్న పేదలకు అక్కడే పార్టీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గుడిసెల్లో ఉండే పేదలకు ఎలాంటి అనారోగ్య పరిస్థితులు ఎదురైనా తక్షణమే వైద్యం అందించేందుకే శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీనిని పేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభు త్వం పేదలను పట్టించుకోవటం లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, సీపీఐ మండల కార్యదర్శి ఎం. సత్తిరెడ్డి, నాయకులు ఉన్నారు.

'కంటి వెలుగు' వినియోగించుకోవాలి

మున్సిపల్ చైర్మన్ నరేందర్



షాద్‌నగర్: కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న నరేందర్

షాద్‌నగర్: ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరు వినియోగించుకోవాలని మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ అన్నారు. శుక్రవారం ఆయన మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో కౌన్సిలర్ పిల్లి శారదతో కలిసి కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్య తెలంగాణ నిర్మాణం కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుటుందన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజన్, కమిషనర్ వెంకన్న, మైనార్టీ నేత జమృత్‌ఖాన్, నాయకులు శంకర్, భిక్షపతి, వీరేశ్, మల్లేశ్, పాండు, మహేశ్, ఉమాపతి, పిల్లి సాయి, విష్ణు, అశోక్, మధు, యాదిరెడ్డి, అమర్, తదితరులు పాల్గొ న్నారు.

కక్కులూరులో కంటి పరీక్షలు

షాబాద్: మండల పరిధిలోని కక్కులూరులో సర్పంచ్ భూనూరి మమత కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంధత్వ రహిత తెలంగాణ సాధనే లక్ష్యంగా సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు కరుణాకర్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు జీవన్‌రెడ్డి, ఉపసర్పంచ్ నర్సింహులుగౌడ్, వైద్య సిబ్బంది గోపాల్‌రెడ్డి, గోపాల్ తదితరులున్నారు.

ఏం చేశారని కార్నర్ మీటింగ్‌లు..?



మాట్లాడుతున్న డీసీసీ ఉపాధ్యక్షుడు జితేందర్‌రెడ్డి

బీజేపీ నాయకులపై కాంగ్రెస్ ధ్వజం

కొందుర్గు: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పేదలకు ఏమి మేలు చేస్తుందని గ్రామాలలో కార్నర్ మీటింగ్‌లు పెడుతున్నారని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు జితేందర్ రెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. నిత్యావసర ధరలు పెంచుతూ పేదలను ఇబ్బంది పెట్టడం తప్పా చేసిందేమీ లేదని విమర్శించారు. పేదలను మోసం చేసేందుకు బీజేపీ నాయకులు యత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నరేందర్, సత్యనారాయణరెడ్డి, కృష్ణారెడ్డి, రవి, రాంరెడ్డి, నర్సింలు, రమేశ్, అమృతయ్య, సాయిలు, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.